కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

విశాలాంధ్ర-కడప: కడప ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ శుక్రవారం కలెక్టర్ శ్రీధర్ చెరుకూరిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన ఎస్పీకి కలెక్టర్ శుభాభినందనలు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీగా నియమింపబడిన ధీరజ్ కునుబిల్లి శుక్రవారం కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా నూతన ఎస్పీని అభినందించి, అన్నమయ్య జిల్లా శాంతిభద్రతలపై వివిధ అంశాలను చర్చించారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం, 20 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు

ఉల్లి మార్కెటింగ్ పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లాలో పండించిన ఉల్లి పంటను.. రైతులకు నష్టం వాటిల్లకుండా మార్కెటింగ్ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన చర్యలను చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితి సింగ్‌తో కలిసి ప్రభుత్వం చేపడుతున్న ఉల్లి పంట కొనుగోలుకు సంబంధించి జిల్లాలోని ఉల్లి ట్రేడర్లతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రస్తుత రైతుల పరిస్థితి దృష్ట్యా ఉల్లి కొనుగోలుపై వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ.. నష్టాల్లో ఉన్న రైతుల నుండి.. అధిక లాభాలను ఆశించారాదని జిల్లాలోని ఉల్లి ట్రెడర్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. నష్టాల బాటలో ఉన్న రైతులకు ట్రేడర్లు ఆర్థికంగా అండగా ఉండాలే తప్ప.. అధిక డిమాండ్ చేయకూడదని జిల్లా కలెక్టర్ ట్రేడర్లను ఆదేశించారు. రైతులు, వ్యాపారస్తులు.. ప్రభుత్వంతో సమన్వయంగా మార్కెటింగ్ చర్యలు చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా.. జిల్లాలో ఉల్లి నిల్వకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని మార్క్ ఫెడ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో రైతులు పండించిన ఉల్లి పంటను మార్కెటింగ్ చేయడంలో ఎదురవుతున్న సవాళ్ళను అధిగమించేందుకు ఎలాంటి చర్యలను అవలంభిస్తే అనుకూలంగా ఉంటుంది అనే అంశంపై.. చర్చించడం జరిగింది. ఎపి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు.. జిల్లా యంత్రాంగం ప్రణాళిక ప్రకారం చర్యలు చేపడుతోందని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు, జిల్లా మార్క్ ఫెడ్ అధికారి పరిమళ జ్యోతి, మార్కెటింగ్ ఎడి ఆజాద్ వలి, ఉల్లి ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

- గత వైసిపి హయాంలో 25 సార్లు
- ప్రస్తుత కూటమి ప్రభుత్వ 15 మాసాల్లో 15 సార్లు వినతి
- ఒక్కటి పరిష్కారం కానీ వైనం.. స్పందించకుంటే ఉద్యమం ఉధృతం
- విద్యుత్ జేపీసీ నేతలు హెచ్చరిక

నిర్లక్ష్యం తగదు

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఇక్కడి రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్‌టిపిపి) ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు గత ఐదు రోజులుగా ఉద్యమంచేస్తున్న సంగతి విదితమే. నిన్నటి వరకు నిరసనలు, ధర్నాలు నిర్వహించిన వీరు శుక్రవారం నుండి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈనెల 19 నుంచి దశల వారి ఆందోళనకు పిలుపునిచ్చిన జేపీసీ అందులో భాగంగానే దీక్షలను ప్రారంభించారు. 22వ తేదీన భారీ ర్యాలీ చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం స్పందించకపోతే 23 సంఘాలు, కాంట్రాక్టు కార్మికుల యూనియన్లతో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ రూపొందించేందుకు జేపీసీ సిద్ధమైంది. తొలుత జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, వి.వి రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసిన ఉద్యమకారులు ర్యాలీగా బయలుదేరి దీక్ష శిబిరం వద్దకు చేరుకున్నారు. వీరభద్రారెడ్డి, సాంబశివారెడ్డి, రాము, రవి శేఖర్ రెడ్డి, నారాయణ, అబ్దుల్ సత్తార్, విజయభాస్కర్ రెడ్డి, సుధాకర్, శివరామయ్య, హనుమంతు రెడ్డి, రవి, ధనరాజ్, యశ్వంత్ కుమార్ రెడ్డి రిలే దీక్షలో పాల్గొన్నారు. సెంట్రల్ జేపీసీ చైర్మన్ ఎస్ కృష్ణయ్య, కన్వీనర్ ఎంవి రాఘవరెడ్డి, కోచైర్మన్ కె.వి శేషారెడ్డి శిబిరాన్ని సందర్శించి దీక్షలలో పాల్గొన్న వారిని అభినందించారు.

..మిగతా 2లో

మాలయ పక్షాల విశిష్టత

విశాలాంధ్ర-పులివెందుల: మాలయ పక్షాల ఆధ్యాత్మికతకు ప్రత్యేక విశిష్టత ఉంది. ఈ మాలయ పక్షాల పట్ల ప్రాచీన కాలం నుంచి పూర్వీకులు ఆచరించిన సంస్కృతి సంప్రదాయాలను నేటికీ ఆచరిస్తూ ఉన్నారు. మాలయ పక్షాలు అంటే భాద్రపద మాసంలోని కృష్ణపక్షం (బహుళ పాడ్యమి) నుంచి మహాలయ అమావాస్య వరకు ఉండే 15 రోజుల కాలం. ఈ కాలాన్ని పితృ పక్షం అని కూడా అంటారు, ఎందుకంటే ఈ సమయంలో పూర్వీకుల ఆత్మలు భూమిని సందర్శించి, శ్రాద్ధకర్మల ద్వారా సమర్పించే నైవేద్యాలను స్వీకరించి, ఆశీర్వదిస్తాయని నమ్ముతారు. ఈ కాలంలో పితృ దేవతలకు తర్పణాలు వదలడం, శ్రాద్ధ కర్మలు చేయడం ఎంతో ముఖ్యమైనది.

మాలయ పక్షాల ఆధ్యాత్మిక విశిష్టత

భారతీయ సంస్కృతి ప్రాచీన కాలం నుంచి ఆచారాలు, సంప్రదాయాలతో సమృద్ధిగా ఉంది. ప్రతి ఆచారానికి ఒక ఆధ్యాత్మికత, జీవన విధానానికి మార్గనిర్దేశం చేసే సూత్రం దాగి ఉంటుంది. అందులో భాగంగా మాలయ పక్షాలు అత్యంత విశిష్టమైనవి. మాలయ పక్షాలు ప్రారంభమైనప్పటి నుండి కుటుంబాలు నియమ నిష్ఠలతో జీవనం సాగిస్తారు. ఉపవాసం, దారపూజలు, దానధర్మాలు ఈ కాలంలో ఎక్కువ ప్రాముఖ్యం పొందుతాయి.

..మిగతా 2లో

క్రమశిక్షణ తోటి జీవించడం చాలా అవసరం: ఎస్పీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప జిల్లా ఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన నచికేత్ విశ్వనాథంని స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ట్రాఫిక్ క్లబ్, సోషల్‌క్లబ్, సైన్స్ క్లబ్ విద్యార్థిని విద్యార్థులు స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపాల్ అదేవిధంగా జిల్లా మేధావి సమాఖ్య అధ్యక్షులు వివేకానంద రెడ్డి కలిసి వారిని సాదరంగా కడప జిల్లాకి ఆహ్వానించడం జరిగింది. శాస్త్రోతంగా వారికి సన్మానం జరిపి విద్యార్థులు ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయనని పట్టు వస్త్రాలతో సన్మానించి విద్యార్థులు శ్లోకపట్టణం చేశారు. విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిక్షణం క్రమశిక్షణతో తమ జీవితాన్ని గడపాలని చెప్పి ఆయన సూచనలు అందించారు. పాఠ్యాంశాలతో పాటు విషయ పరిజ్ఞానాన్ని, పోలీస్ విధి విధానాలను, ఏ విధమైనటువంటి కొత్త రకాలచట్టాల పై అవగాహన పెంచుకోవాలని, అప్పుడే వారు బాధ్యత గల భారతీయ పౌరులు గల ఎదగా గలుగుతారని చెప్పారు. విద్యార్థులందరికీ ఆశీస్సులు అందించి విద్యార్థులతో పాఠశాల విషయాలను అడిగి తెలుసుకుని ప్రతి ఒక్కరిని అభినందించి పంపించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సంధ్యా, రజియా, లక్ష్మీదేవి, జయ చంద్ర, ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

రాజంపేట అభివృద్ధికి నిబద్ధతతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మార్వోలు ఎంపీడీవోలు వివిధ శాఖల మండల స్థాయి సిబ్బంది తదితరులతో రెవెన్యూ, వ్యవసాయం ఉద్యానవనం,

..మిగతా 2లో

క్లుప్తంగా

తేనేటి విందులో ఇంచార్జ్ చమర్తి

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలో ని ఇది నేను కలవ పంచాయతీ బేస్తపల్లిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త జక్రియ, బాబు, ఇస్మాయిల్లు రాజంపేట తెదేపా ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజుకి ఘన స్వాగతం పలికి చమర్తి జగన్మోహన్ రాజు తో పాటు మండల అధ్యక్షులు కల్లేరెడ్డప్పకు సెలవతో ఘనంగా సన్మానించారు. అనం తరం చేనేటి విందులో పాల్గొన్నారు. శివకుమార్ నాయుడు, బెల్లాల రమణ, సుబ్బరామయ్య, చంద్రమౌళి, ఎల్వి రమణ, బిజెపి వెంకట్రామరాజు, మహేశ్వర రాజు, నేతి రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేదు

విశాలాంధ్ర-అట్లూరు: రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ చేస్తు న్నట్లు అట్లూరు మండలం వ్యవసాయ శాఖ అధి .కారి రామకృష్ణయ్య, తెలిపారు. ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ చేస్తున్నట్లు కొండూరు, కుంభగిరి గ్రామ సచివాలయా లకి 220బస్తాలు, అలాగే కమలకూరు సచివాలయం పరిధిలో 220బస్తాలు యూ రి మొత్తం 20 టన్నులు యూరియాను రామమోహనరెడ్డి, పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు తెలి పారు. స్థానిక రైతుసేవాకేంద్రంలో సిబ్బం దితో వారు శుక్రవారం సమీక్షా సమా వేశాన్ని నిర్వహించారు. ఈ నెలాఖరులోపు ఖరీఫ్కు సంబంధించి ఈ-పంట నమోదు పూర్తి చేయాలని తెలిపారు.

మాలయ పక్షాల విశిష్టత

మొదటి పేజీ తరువాయి

వంశ పరంపర క్షేమం, కుటుంబ సౌఖ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది.

అమావాస్య ఆచారాలు

ఈ కాలానికి ఉత్తరమైన ఘట్టం అమావాస్య రోజు. ఈ రోజున విగతజీవ బంధువులు, తల్లిదండ్రులను స్మరించుకుంటూ వారికి ఇష్టమైన వంటకాలను నైవేద్యంగా సమర్పిస్తారు. వారి ఆశీస్సులు కుటుంబానికి కాపాడుతాయన్న విశ్వాసం దీనికి మూలం. ఈ ఆచారం వెనుక ఉన్న ప్రధాన భావం పూర్వజుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేయడం. మన వంశవృక్షం, మన పుట్టుకకు మూలమైన వారిని స్మరించడం, వారి స్ఫూర్తిని అనుసరించడం ఒక ఆధ్యాత్మిక ధ్యేయం.

కుటుంబ సమైక్యతకు చిహ్నం

మాలయ పక్షాల సందర్భంగా కుటుంబ సభ్యులంతా ఒక్కచోట చేరి ఆచారాలు నిర్వహించడం పరస్పర ఐక్యతను బలపరుస్తుంది. వంశ వృక్షాన్ని గుర్తుచేసుకుంటూ కొత్త తరాలకు సంస్కృతి వారసత్వాన్ని అందించడం ఈ సంప్రదాయం ప్రధాన బలం. మాలయ పక్షాలు కేవలం ఆచారం మాత్రమే కాదు, మన సంస్కృతి లోతు, పూర్వరోజుల పట్ల గౌరవం, సమాజంలో సమైక్యతకు ప్రతీక. నేటికీ విశ్వాసంతో ఈ ఆచారం కొనసాగడం భారతీయ సంస్కృతి నిలకడను ప్రపంచానికి చాటుతోంది.

టిడిపి నాయకుల నిర్వాకం వల్లే హౌసింగ్ కాలనీ పూర్తి కాలేదు..

- మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

విశాలాంధ్ర-పులివెందుల: హౌసింగ్ కాలనీ నిర్మాణాలు సకాలం లో పూర్తి అవ్వకపోవడానికి కారణం టీడీపీ నాయకులే నని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి హోదాలో జగన్ మోహన్ రెడ్డి హౌసింగ్ కాలనీ నిర్మాణాలు ప్రారంభించే నాటికి ముందు రోజు అనగా 2020 డిసెంబర్ 24 వ తేదీ కోర్టులో కేసు వేసి దాదాపు ఏడాది పాటు ఆలస్యం చేసిన దుర్మార్గపు ఆలోచన చేసింది తెలుగుదేశం పార్టీనే అని కొత్త ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న ఇంతవరకు కాంట్రాక్టర్ లకు లకు బిల్లులు చెల్లించలేకపోవడంతో రాక్రీట్ సంస్థ కోర్టుకు వెళ్ళిందని కూటమి ప్రభుత్వం నిర్వాకం వలనే హౌసింగ్ నిర్మాణాలపై ఎటువంటి పురోగతి కనిపించలేదన్నారు. అయితే గతంలో లబ్ధిదారుని వాటా కింద ప్రజల నుంచి సేకరించిన 35000 రూపాయలు మునిసిపల్ కమీషనర్ ఖాతాలోనే ఉందని, వాటి వివరాలు కమీషనర్ పత్రిక పరంగా ప్రజలకు తెలియచేస్తారన్నారు. ప్రజలకు పలు కాలనీ లు నిర్మించి వేల సంఖ్యలో గృహాలు నిర్మించి ఇచ్చిన ఘనత వైయస్ కుటుంబందే అని ప్రజల సొమ్ము ను తినే సంప్రదాయం మా పార్టీ కి లేదని గట్టిగా చెప్పారు. గతంలోకదిరి కి వెళ్లే మార్గం లో టిడ్కో గృహాలు అంటూ కేవలం గుంతలు త్రవ్వి 20 వేల రూపాయలు సేకరించి ప్రజలను మోసం చేసిన ఘనత కూడా టీడీపీ వారిదే అన్నారు. కూటమి ప్రభుత్వం చేయలేక కల్లబొల్లి మాటలు చెప్పుతూ రాక్రీట్ సంస్థ పై మరొకరి పై ఆరోపణలు చేయడం దిక్కుమాలిన చర్య అన్నారు. బీటెక్ రవి కి చిత్తశుద్ధి ఉంటే చంద్రబాబు నుంచి పులివెందుల హౌసింగ్ కాలనీ లో ఆగిపోయిన మౌలిక సదుపాయాలు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించుకొని తరువాతవిమర్శలు చేస్తే బాగుంటుందని ఎద్దేవా చేసారు.వైద్య కళాశాల లో ఆసుపత్రి ప్రధాన భాగమని , మెడికల్ కళాశాల గురించి బేసిక్స్ తెలుసుకుని బీటెక్ రవి మాట్లాడితే బాగుంటుందని ఎద్దేవా చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మేము ఎక్కడైనా ఎవరికైనా ఒకే ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చి ఉంటే నిరూపిస్తే దేనికైనా సిద్ధమన్నారు. నిరూపించ లేకుంటే బీటెక్ రవి రాజకీయ సన్యాసం తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మెన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిపి విధానంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య దూరం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలల నిర్వహణ విషయంలో తీసుకుని వస్తున్న పి పి పి మోడల్ పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య ను దూరం చేస్తుందని ప్రముఖ వైద్యులు అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఐ ఎం ఏ హాల్లో ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నాగార్జున రెడ్డి అధ్యక్షతన పిపిపి విధానం వల్ల లాభమా...నష్టమా అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉంటే పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెడికల్ సీట్లు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. పి పి పి విధానం తీసుకువస్తే కార్పొరేట్ గ్రూప్స్ నియంత్రణలోకి మెడికల్ కళాశాలలు వెళ్లిపోతాయని తెలిపారు. ఫ్యాకల్టీ, ఫీజు, విద్యార్థుల ఎంపిక వారి చేతుల్లో ఉంటుందని చెప్పారు. ఎవరు ఎక్కువ డబ్బు చెల్లిస్తే వారికే సీట్లు వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మెరిట్ వచ్చిన వారికి సీట్లు తక్కువగా ఉంటాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు మెడికల్ కళాశాలలకు పి ప మోడల్ అమలు చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసిందని చెప్పారు. సమావేశంలో డాక్టర్ పుత్తా బాలిరెడ్డి, డాక్టర్ గౌస్ పీర్, డాక్టర్ నాగేంద్రప్రసాద్, డాక్టర్ రామచంద్ర య్య, డాక్టర్ శివారెడ్డి, డాక్టర్ రామ గోపాల్, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ శ్యామ్యూల్ చక్రవ ర్తి, డాక్టర్ పవన్ రెడ్డి, డాక్టర్ సుధాకర్, పెంచలయ్య అభిప్రాయాలను వెల్లడించారు.

రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను సద్వినియం చేసుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు మనకు ఆయుధం వంటిదని, హక్కుల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని, పౌరులందరూ సద్వినియోగం చేసుకోనీ సమాజా హితానికి ఉపయోగపడుతుందని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (హెచ్ ఆర్ పి సి ఐ) నేషనల్ చైర్మన్ తల్లూరి ప్రసన్న కుమార్ అన్నారు. 2016లో హెచ్ ఆర్ పి సి ఐ ను స్థాపించామన్నారు. స్వేచ్ఛగా జీవించడానికి రాజ్యాంగం ఇచ్చిన హక్కుల గురించి అవగాహన కల్పిస్తున్నామని, డిసెంబర్ లో ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని చెప్పారు. శుక్రవారం కడప ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియంలో హెచ్ ఆర్ పి సి ఐ కడప ఉమ్మడి జిల్లాల ఆర్గనైజర్ దేవిడ్ కళ్యాణ్ రాజు ఆధ్వర్యంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ ఆర్ పి సి ఐ మహిళా చైర్మన్ అన్నపురెడ్డి రాణమ్మ, లీగల్ చైర్మన్ వినయ్ కుమార్, రీజినల్ చైర్మన్ పులి శ్రీనివాస్, స్టేట్ చైర్మన్ లు పి. సందీప్, గురుమూర్తి, వైస్ చైర్మన్ చాన్ బాష, స్టేట్ లీగల్ సెల్ చైర్మన్ భాస్కర్, స్టేట్ ఉమెన్ చైర్ పర్సన్ డా. ఉమాదేవి, స్టేట్ చైర్మన్ హుస్సేన్ రెడ్డి, కర్నూలు జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్, కోటిరెడ్డి ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ సలీం భాష, మోటివేషనల్ స్పీకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం తగదు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో గత వైసిపి, ప్రస్తుత కూటమి ప్రభుత్వాలు విఫలం చెందాయని మండిపడ్డారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో 25సార్లు, ప్రస్తుత కూటమి సర్కార్ 15నెలల్లో 15సార్లు యాజమాన్యాన్ని కలిసి విజ్ఞప్తి చేసినప్పటికీ ఒక్క సమస్య పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్ర మానికి ప్రాంతీయ జేఏసీ చైర్మన్ మహేష్ రెడ్డి అధ్యక్షత వహించగా 1104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలరావు, వైస్ చైర్మన్ రామలింగారెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిర్యాల బాలకాశి, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేత సిద్దయ్యతో పాటు జేఏసీలోని 23యూనియన్లు, సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రతి విద్యార్థి రాజ్యాంగం గురించి తెలుసుకోవాలి

విశాలాంధ్ర-కడప వైవీయూ: ప్రతి విద్యార్థులు రాజ్యాంగం చదివి అవగాహన చేసుకోవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఆకాంక్షించా రు. భారత ప్రభుత్వ కమీషన్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టెర్మినాలజీ(సి.ఎస్.టి.టీ) వి ద్యా మంత్రిత్వ శాఖ, ఉన్నత విద్యా శాఖ, న్యూ ఢిల్లీ ,వైవీయూ అకడమిక్ అఫైర్స్ ఆధ్వర్యంలో "75 సంవత్సరాల భారత రాజ్యాంగం సాంకే తిక పదజాలంపై 2 రోజుల జాతీయ సదస్సు " ముగింపు సభ శుక్రవారం సాయంత్రం వైవీయూలోని న్యూ అడ్మినిస్ట్రేషన్ భవనంలోని అన్నమాచార్య సెనేట్ హాల్లో నిర్వహించారు.

రాజంపేట అభివృద్ధికి నిబద్ధతతో పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి

గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాజంపేట నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశాన్ని ప్రారంభించిన రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన... రాజంపేట నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనలో సమస్య వచ్చిన తర్వాత దానిపై స్పందించడం కాకుండా ప్రో యాక్టివ్ గా ఉండాలని, సమస్య రాకముందే సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా పాలన సాగాలని పేర్కొన్నారు. రాజంపేట మున్సిపాలిటీకి సంబంధించి డ్రైనేజీ వ్యవస్థ చెత్త సేకరణ ప్రజారోగ్య సిబ్బంది తదితర అంశాలపై రాజంపేట మున్సిపల్ కమిషనర్ తో వివిధ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా పై దృష్టి సారించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లను, శానిటేషన్ సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకొని సురక్షితమైన నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వ్యవసాయంపై సమీక్షిస్తూ రాజంపేట నియోజకవర్గంలో పండిస్తున్న వివిధ రకాల పంటలు వాటి విస్తీర్ణత దృష్టి సారించాల్సిన అంశాలపై వ్యవసాయ శాఖ అధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన శాఖ గురించి సమీక్షిస్తూ నియోజకవర్గంలో ఎక్కువగా పండిస్తున్న మామిడి అరటి పంటలపై వివరాలు అడిగి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలు మరియు ఇతర సమస్యలపై వివరాలను ఉద్యానవన శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పశు సంవర్ధక శాఖ పై సమీక్షిస్తూ నియోజకవర్గంలో పశుసంపద వాటికి వ్యాక్సినేషన్ కార్యక్రమం సరిగా జరుగుతోందా లేదా వంటి అంశాలను పశు సంవర్ధక శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు.రహదారులు మరియు భవనాలు శాఖలో పెండింగ్ పనులపై వివిధ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు మరియు భవనాల శాఖ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేసి రాష్ట్రస్థాయి రహదారులు జాతీయ రహదారులతో కలిసేలా ప్రణాళికల రూపొందించుకొని ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మరియు ఐసిడిఎస్ శాఖలవారు సమన్వయంతో పని చేయాలన్నారు. అదనపు పీహెచ్సీలు అవసరమైన చోట నివేదికలను తయారు చేసే వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలన్నారు. విద్యాశాఖ పై సమీక్షిస్తూ నియోజకవర్గంలో ఏ ఏ పాఠశాలల్లో ఏ సబ్జెక్టులలో విద్యార్థుల నైపుణ్యత తక్కువగా ఉంది ఎందుకు తక్కువగా ఉంది వంటి ప్రశ్నలు విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. స్త్రీ శక్తి పథకంలో బస్సులలో ఆక్యుపెన్సీ రేషియో తదితర అంశాలపై ఆర్టీసీ శాఖ అధికారిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ శాఖపై సమీక్షిస్తూ స్టేజ్ కన్వర్షన్, లేఅవుట్లలో నిర్మాణాలు పూర్తి కాకపోవడానికి కారణాలు తదితర అంశాలను హౌసింగ్ శాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ నీటి సరఫరాపై సమీక్షిస్తూ ప్రస్తుతం చేపడుతున్న వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుపై వివిధ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖపై సమీక్షిస్తూ ప్రధానమంత్రి కుసుం మరియు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాలపై వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ పై దృష్టి సారించాలని అని మండలాల ఎంపీడీవోలను ఆదేశించారు. అనంతరం నియోజక వర్గంలోని వివిధ మండలాలలో దృష్టి సారించాల్సిన అంశాల గురించి చెప్పాలని ఎంపీడీవోలను అడగగా సంబంధిత మండలాల ఎంపీడీవోలు వివిధ అంశాలను జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈసమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన, రాజంపేట నియోజకవర్గం మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బడికి పోవాలంటే దారేది సారూ

విశాలాంధ్ర-ముద్దనూరు: మండల పరిధిలోని కె.తిమ్మాపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకి వెళ్లాలంటే పిల్లలు నరకయాతన పడుతున్నారు. వర్షం వచ్చిందంటే దారి పొడవునా నీరు చేరి దారంతా బురదమయంతో నడవలేని పరిస్థితి నెలకొందని పిల్లలు వాపోతున్నారు. దారి పొడవునా కంప చెట్లు వేపుగా పెరిగి విషపురుగులు సంచరిస్తున్నాయని బడికి పోవాలంటే చాల భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున సంబంధిత అధికారులు కంప చెట్లు తీసేసి, వర్షపు నీళ్లు నిలువకుండ చేయాలనీ విద్యార్థులు తలిదండ్రులు కోరారు.

ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకోవాలి

- కూటమి సర్కారుకు వైసిపి హెచ్చరిక

విశాలాంధ్ర-పులివెందుల: వైద్యకళాశాలలను ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచనను విరమించుకోవాలని కూటమి సర్కారును వైసిపి హెచ్చరించింది. పులివెందులలో శుక్రవారం కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ సోషల్ మీడియా, యువజన, విద్యార్థి, వాలంటీర్ అలాగే వివిధ అనుబంధ విభాగాలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో "ఛలో మెడికల్ కాలేజ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర మొత్తం మీద 17 మెడికల్ కాలేజీలు 8500 కోట్లతో శ్రీకారం చుట్టారని అందులో ఐదు కాలేజీలు పూర్తయి తరగతులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. అలాగే రెండు కాలేజీల్లో 2024-25 సంవత్సరానికి తరగతులు ప్రారంభించుకోవచ్చని ఎన్ఎంసి 50 సీట్లను మంజూరు చేశారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం సౌకర్యాలు లేవని తిరిగి లేఖ రాసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 15 నెలలు పూర్తవుతున్న ఏ ఒక్క మెడికల్ కాలేజీలో కూడా ఒక ఇటుక కూడా పేర్చకుండా జగనన్న ప్రభుత్వంలో కట్టిన మెడికల్ కాలేజీలను కూడా ప్రైవేటీకరణ చేయడం వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేయడంతో పాటు పేద ప్రజలకు వైద్యమును దూరం చేయాలని చూస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీ ప్రైవేటకరణ వెనక్కి తీసుకోవాలని అలాగే అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీలను పూర్తి చేసి 2026-27 ఆకడమిక్ సంవత్సరానికి తరగతులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే స్థలాలు కేటాయించి, భవనాలు నిర్మించి , సౌకర్యాలు కల్పించి ప్రైవేట్ పరం చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. అంటే కొత్తగా ప్రైవేట్ కాలేజ్ లు నిర్మించుకోవచ్చు కదా కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, కౌన్సిలర్ కిషోర్, మాజీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి వేముల మండలం ఇంచార్జ్ సాంబశివరెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్సిపి రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంఘం అధ్యక్షులు నూరు భాషా సంఘం అధ్యక్షులు ఓతురు రసూల్, వైయస్సార్ సిపి నాయకులు సోపాల వీర, పద్మనాభ రెడ్డి, దేరంగుల చంద్రమౌళి, భారీ సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

న్యూస్ రీల్

41మంది ప్రాంగణ ఉద్యోగాలకు ఎంపిక

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని జేఎన్టియూ ఇంజనీరింగ్ కళాశాలలో 41మంది విద్యార్థులు ప్రాంగణ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ తెలిపారు. స్పైడర్ కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూలలో ఉద్యోగాలు సాధించినట్లు ఆయన వెల్లడించారు. ఈ ఉద్యోగాల ఎంపికలో సిఈసి విభాగం నుండి 12మంది, సివిల్ విభాగం నుండి 5 మంది, ట్రిబుల్ ఈ నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఆయనతోపాటు ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాధాకృష్ణ, వివిధ విభాగాధిపతులు అభినందించారు.

అత్యాచారం కేసులో పదేళ్లు జైలుశిక్ష

విశాలాంధ్ర-వేంపల్లి: బాలికను అత్యాచారం చేసిన కేసులో వేంపల్లెకు చెందిన తమ్మిశెట్టి రామాంజనేయులుకు కడప పోక్సో కోర్టు ఇన్చార్జ్ జడ్జి యామిని 10ఏళ్ళ జైలు శిక్ష, రూ.3 వేలు జరిమానా విధించారు. 15ఏళ్ల బాలికను రామాంజనే యులు బలవంతంగా తీసుకెళ్లి అత్యాచారం చేసినట్లు ఆమె తల్లి 2019లో వేంపల్లె పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి డి.ఎస్.పి వాసుదేవన్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నేరం రుజువు కావడం తో శిక్ష విధించినట్లు పోలీసులు వెల్లడించారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-వేంపల్లి: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని ప్రిన్సిపల్ నాగేంద్ర అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం టెర్రస్ గార్డెనింగ్ మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. నాగేంద్ర మాట్లాడుతూ ఇంటి ఆవరణలో, సమీప ప్రాంతాల్లో మొక్కలు నాటుట వలన కలిగే విభిన్న ప్రయోజనాలను విభిన్న ఉదాహరణల ద్వారా వివరించి విద్యార్థులను ఉత్తేజపరచి, మారుతున్న కాలానికి అనుగుణంగా టెర్రస్ గార్డెన్ యొక్క ఆవశ్యకతను వివరించారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కల సంరక్షణ, మొక్కల పెరుగుదల వంటి విషయాల్లో తీసుకోవలసిన మెలకువలను తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ నవీకరణ వలన కలిగే కాలుష్యాన్ని నివారించి తద్వారా కలిగే ఆరోగ్య సమస్యలను నివారించుకోవడానికి ప్రకృతి వ్యవసాయ విధానాలను అలవర్చుకోవాలని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ ,అధ్యాపకురాలు డాక్టర్ సి. మల్లేశ్వరమ్మ ,డాక్టర్ యల్.నాగలక్ష్మి దేవి అధ్యాపకులు తేజేంద్ర, వినోద్, ప్రసాద్ పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి రాజీనామా చేయాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: వైసిపి అధినేత జగన్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని మా జీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి డిమాండ్ చేశారు. వేంపల్లిలో శుక్రవారం ఆయన మీడి యాతో మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా ఇస్తే తాను అసెంబ్లీకి వస్తాననడం మూర్ఖత్వమన్నా రు. అలాగే తాను మాట్లాడేందుకు ఎక్కువ సమయం కేటాయించాలనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ వాదనలో పసలేదని, .ఇవి చిన్నపిల్లల చేష్టలని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ నియమ నిబంధనల ప్రకారం ,సాంప్రదాయాల ప్రకారం మొత్తం అసెంబ్లీ సభ్యుల సంఖ్యలో 10శాతం శాసనసభ్యులు ఉన్న పార్టీకి ప్రతిపక్ష పార్టీ హోదా ,ఆ పార్టీ ఫ్లోర్ లీడర్ కు ప్రతిపక్ష నాయకుని హోదా ఇస్తారని ,లేకపోతే ఇవ్వరని తులసి రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1994లో మొత్తం శాసనసభ్యుల సంఖ్య 294 .కాగా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 26 మంది ఎమ్మె ల్యేలు మాత్రమే గెలిచారని ,మూడు తక్కువ ఉన్న కారణంగా కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని , కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ జనార్దన్ రెడ్డికి ప్రతి పక్ష నాయకుని హోదా ఇవ్వలేదని తులసిరెడ్డి గుర్తు చేశారు. .అసెంబ్లీకి పోయి సమస్యల మీద మాట్లడడమా లేక రాజీనామా చేయడమా ఈ రెండే మార్గాలని హెచ్చరించారు. పులివెందుల నియోజకవర్గ ఓటర్‌గా తాను ఈ డిమాండ్ చేస్తున్నట్లు తులసి రెడ్డి అన్నారు.

ఐకమత్యంతో దసరా ఉత్సవాలను జయప్రదం చేద్దాం

- పోలీసులు, మీడియా సహకారం మరువలేనిది - ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి

విశాలాంధ్ర-చెన్నూరు: అమ్మవారి భక్తులందరం కలిసి ఐకమత్యంతో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను జయప్రదం చేద్దామని శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు 20లక్షలకు పైగా ఖర్చు అవుతుందన్నారు. భక్తుల సహకారంతో ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. నవరాత్రులలో ఒక్కరోజు ఒక అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తుందని ఆయన తెలిపారు. కడప, ప్రొద్దుటూరు ఉత్సవాలతో సమానంగా చెన్నూరులో కూడా ఉత్సవాలు చేపడుతున్నామని, అందుకు ప్రజలు సహకరించి బాగా జరిగే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఐదు వారాలు అమ్మవారి చుట్టూ ప్రదక్షిణ చేస్తే కచ్చితంగా ఫలితం ఉంటుందని, చాలా శక్తి గల అమ్మవారిని ఆయన తెలిపారు. రెండవ తేదీన దసరా రోజు ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, విజయ్, రెడ్డి ప్రసాద్, వెంకటేష్, రెడ్డి వెంకటసుబ్బయ్య(చిన్న), పాండురంగ, అల్లి లోకేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన క్రీడా పోటీలు

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) మండల కో ఆర్డినేటర్ గౌరీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ పోటీల లో మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 14, 17 సంవత్సరాల లోపు బాల బాలికలు రెండేసి విభాగాలుగా పలు క్రీడలలో తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. మొదటిరోజున కబడ్డీ, వాలీబాల్, చెస్, యోగ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, మండల విద్యాశాఖ అధికారి అనంతకృష్ణ, నందలూరు, పాటూరు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, మాధవీలత, వ్యాయామ ఉపాధ్యాయులు గౌరీ, సుస్మిత, సునీత, జగన్, వెంకట మధు, హరిణి, శిల్పి ఆనందాచారి, గొంటుముక్కల వెంకటరమణ, బోగా వెంకటసుబ్బయ్య, షఫీ ఉల్లా తదితరులు ఈ క్రీడాపోటీలను ప్రణాళికా బద్ధంగా నిర్వహించారు.మండల స్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు త్వరలో డివిజన్ స్థాయిలో జరగబోయే పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించిన వారవుతారని కోఆర్డినేటర్ గౌరీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్లోరీకిరణ్ ఉజాల, విజయ కుమారి, గీత, రమణమ్మ, జ్యోతి ప్రియ, ప్రసాదరావు, గాయత్రీ దేవి, డాక్టర్ శర్వాణి, షాకీర్ హుస్సేన్, పెంచలయ్య వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

విశాలాంధ్ర-కడప రూరల్: కలెక్టరేట్ కార్యాలయం నందు రైతు సంఘం నాయకులు ఉల్లి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్లు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 15000 ఎకరాలలో ఉల్లి పంటను సాగు చేయడం జరిగిందని, మైదుకూరు, జమ్మలమడుగు, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాలలో ఉల్లి పంటను సాగు చేయడం జరిగిందని, అత్యధికంగా కమలాపురం నియోజకవర్గం ఒక్క వీరపునాయనిపల్లె మండలంలోనే 3000 ఎకరాలలో సాగు చేయడం జరిగిందని, వేసిన పంట చేతికొచ్చిందని సంతోషపడే దానికంటే ఉల్లి వేసిన రైతులు తీవ్రమైన బాధలో ఉన్నారని నిన్నటి దినం కర్నూలు మార్కెట్ యార్డులో క్వింటాల్ ఎర్రగడ్డలను 50 రూపాయలకు కొంటామని చెప్పిన విషయాన్ని పత్రికలలో ప్రధాన శీర్షికలలో చూస్తే ఉంటే మనసు తరుక్కు పోతా ఉందని, ఉల్లి పంట వేసిన రైతుల దౌర్భాగ్యం ఏమిటని వారు ఆవేదనను వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా సర్వోన్నతాధికారి వెంటనే స్పందించి వ్యాపారులు ముందుకు వచ్చే తప్పు,కమలాపురం, మైదుకూరు మార్కెట్ యార్డులలో ఉల్లి పంటను కొనుగోలు చెయ్యలేమని చెప్పడం చూస్తా ఉంటే ఆశ్చర్యం వేస్తా ఉన్నదని, వ్యాపారులు ముందుకు రాలేదన్న విషయాన్ని సాకుగా చూపించడం మాని వెంటనే ప్రభుత్వం ప్రకటించిన కేంద్రాలలో మద్దతు ధర 1200 రూపాయలతో ఉల్లి కొనుగోలును వెంటనే ప్రారంభించాలని లేనిపక్షంలో ఉల్లి రైతుల పక్షాన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యం లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తూ వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గంగా సురేష్, సిపిఐ కమలాపురం నియోజకవర్గ కార్యదర్శి జి.నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది

- అయ్యవారిచెరువు కరకట్టకు గండి
- భారీ వరద నీటితో కొట్టుకుపోయిన కాజ్వే
- గ్రామాలకు సంబంధించిన రవాణా

విశాలాంధ్ర-సుండుపల్లె: గతంలో 2020 సంవత్సరంలో నివర్ తుఫాన్ కారణంగా మండలంలోని చెరువులో ప్రాజెక్టులు తెగిపోయాయి. అప్పటినుండి ఇప్పటివరకు అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇన్ని వెళ్ళగా రైతులకు శాపంగా మారింది గతంలో తూతూ మంత్రంగా అయ్యవారి చెరువు రింగు బండను మట్టితో ఏర్పాటు చేశారు. అయితే ఈ ఏడాది కురుస్తున్న భారీ వర్షాలకు ఆదినారాయణ రెడ్డి జలాశయం పించా ప్రాజెక్ట్ తోపాటు చెరువులు నిండి తొనిగిసలాడుతున్నాయి, దీంతో గ్రామస్తులు స్థానిక రైతులు అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు స్వయంగా ఇరిగేషన్ అధికారి నాగేంద్ర నాయక్,కు అయ్యారి చెరువును పరిశీలించే క్రమంలో గ్రామస్తులు రైతులు తెగిపోతుందని ముందస్తుగా తెలిపిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంవల్లే గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రింగుబండకు గండిపడి తెగిపోయిందని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాయ్ వారి చెరువు దిగువన ఆయకట్టు రైతులు సుమారు 700ఎకరాల పైనే ఉందని రైతులు,ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందస్తుగా చెరువులను మరమ్మతులు చేయాల్సిన అధికారులు నిమ్మక్క నేల ఇచ్చినట్లు వ్యవహరించడం, రైతులకు శాపంగా మారింది. అయ్యవారిచెరువు తెగిపోవడంతో సుండుపల్లె పింఛ ప్రధాన రహదారి మధ్యలో చెరుకు మండ్లపల్లె సమీపంలోని కాజ్వే కొట్టుకొని పోవడంతో చెరుకువాండ్లపల్లి, ముదుంపాడు కురవపల్లి, ముదుంపాడు, పింఛ, రెడ్డివారిపల్లి, కందులోల్లపల్లి, పేట, వీటితో పాటు పింఛ ప్రాజెక్టు నుండి వరద నీటిని దిగువకు విడుదల చేయడంతో చిన్న బిడికి, పెద్దబిడికి, వాయులొడ్డబిడికి, కటార మడుకు, రాగిమానుబిడికి, మిట్టబిడికి, మాచిరెడ్డిగారిపల్లె, రాయవరం రెడ్డివారిపల్లె, బండివాండ్లపల్లి, గ్రామాల ప్రజలకు రవాణా స్తంభించిపోయింది. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్వరితగతను మరమ్మతులు చేయించి రైతులను ఆదుకోవాలని అలాగే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు.

సంక్షిప్త వార్తలు

మహిళలతోనే కుటుంబానికి ఆరోగ్యం

విశాలాంధ్ర-సందలూరు: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని నాగిరెడ్డి పల్లె మేజర్ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ పేర్కొన్నారు. నాగిరెడ్డిపల్లె 3కి సంబందించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఏరియా లో శుక్రవారం స్వశక్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటనారాయణ, పి హెచ్ ఎన్ శైలజ, ఆరోగ్య కార్యకర్త మధుసూదన్ రెడ్డి, 104సిబ్బంది, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: సమాజంలో పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని బిజెపి మండల అధ్యక్షులు సాయం శ్రీధర్ పేర్కొన్నారు. నరేంద్రమోడి మానసపుత్రిక స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం ఉదయం కొత్త ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పగడాలపల్లికి వెళ్లె సిమెంట్ రోడ్డు పక్కన పేరుకు పోయిన చెత్త చెదారాన్ని ఊడ్చి పారిశుధ్య కార్మికులతో పరిశుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ మెరుగైన పారిశుద్యం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో తోట శ్రీనివాసులు, సుబ్బారావు, వెంకటరెడ్డి, రాము, సాయి ఆచారి, సుమంత్, జ్యోతి, కిరణ్ పాల్గొన్నారు.

బిట్స్‌లో కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-రామాపురం: మండల పరిధిలోని బిట్స్ కళాశాలలో రాయచోటి పట్టణానికి చెందినఅగర్వాల్ కంటి ఆస్పత్రి సిబ్బంది శుక్రవారం కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా 400 మంది విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మస్నూరు భాస్కర్ మాట్లాడుతూ తమ కళాశాలలో డాక్టర్ అగర్వాల్ కంటి ఆస్పత్రి ఇబ్బందికంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకోవడం సంతోషంగా ఉన్నారు ఈ వైద్య శిబిరంలో కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అట్లూరులో వైద్య శిబిరం

విశాలాంధ్ర-అట్లూరు: నియోజకవర్గ వ్యాప్తంగా మహిళల ఆరోగ్య సాధికారత కోసం "స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ - ఆరోగ్యవంతమైన మహిళ, బలమైన కుటుంబానికి పునాది" పేరుతో గల జాతీయ స్థాయి ఆరోగ్య కార్యక్రమాన్ని అట్లూరు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, డీసీసీబ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.

మాదకద్రవ్యాలతో జీవితాలు చిన్నాభిన్నం

- ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథరెడ్డి హెచ్చరిక..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: విద్యార్థి దశ సున్నితమైంది.. నేను మీ దశ నుంచే చదువులో ఆసక్తి కనబరుస్తూ ఈ దశకు చేరుకున్నాను. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. చరవాణులను మంచికి మాత్రమే ఉపయోగించాలని ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథరెడ్డి సూచించారు. మండల పరిధిలోని పొట్లదుర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాలపై, ట్రాఫిక్, 112, సైబర్ క్రైమ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి వాటిపై విశ్వనాథరెడ్డి అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థికి ఓ సంకల్పం ఉండాలని అప్పుడే అనుకున్న లక్ష్యం చేరుకుంటారని గుర్తు చేశారు. మాదకద్రవ్యాల వినియోగంతో జీవితాలు చిన్నాభిన్నమవుతాయన్న సంగతి గుర్తుంచుకోవాలని సీఐ హెచ్చరించారు. విశ్వనాథరెడ్డి ప్రసంగం విద్యార్థిని విద్యార్థుల ను ఆలోచింప చేసిందని చెప్పవచ్చు. కార్యక్రమంలో ఎస్ఐ నాగ మురళితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అట్లూరు: అట్లూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం నందు ముఖ్య అతిథిగా శుక్రవారం పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా.దాసరి సుధ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమం అక్టోబర్ 2 వరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరుగుతుంది. కావున మహిళలు మీకు ఉన్న అనారోగ్యాలు తెలుసుకొని చికిత్స పొంది మీ యొక్క ఆరోగ్య సమస్యలను నయం చేసుకొని ఆరోగ్యవంతంగా,శక్తివంతంగా తయారు కావాలని సూచించడం జరిగింది. అనంతరం మహిళలకు, గర్భిణీలకు,పిల్లలకు సంబంధించిన పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, నాయకులు చిన్న సూర రెడ్డి, మాధవ రెడ్డి, జిల్లా కార్యదర్శి బ్రహ్మ నంద రెడ్డి, మల్లికార్జున రెడ్డి, డీలర్ కృష్ణా రెడ్డి, ఓబుల్ రెడ్డి, వెంకట సుబ్బరాయుడు, వరికుంటఓబుల్ రెడ్డి, నాగలక్ష్మి నరసా రెడ్డి, గంగి రెడ్డి, రమణయ్య ఇతర ముఖ్యమైన నాయకులు, డాక్టర్స్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా కొరత సృష్టిస్తే చట్టపరమైన చర్యలు జేడీఏ

విశాలాంధ్ర-ముద్దనూరు: యూరియా కొరత సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జేడీఏ చంద్ర నాయక్ అన్నారు. మండలంలో ఉన్న ఎరువుల దుకాణాలను శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసారు. దుకాణాల్లో ఎరువుల స్టాక్ రిజిస్టర్లు ,బిల్లు పుస్తకాలను,ఈ పాస్ మిషన్ లు తనిఖీలు చేసి గోడౌన్ లో ఉన్న స్టాక్ వివరాలను పరిశీలించారు. యూరియా వాడకం గురించి రైతులకు అన్ని విధాలుగా క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. అగ్రి ల్యాబ్‌ను ,రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఓ వెంకట క్రిష్ణారెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

పురపాలికలో ప్రత్యేక పారిశుధ్యం పనులు

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఎర్రగుంట్ల పురపాలికలో మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా పారిశుధ్యం పనులు నిర్వహిస్తున్నారు. ఉదయం 6 గంటల నుండి పట్టణంలోని పలు వీధులలో మున్సిపల్ కమిషనర్ శేషఫణి కలియ తిరుగుతూ పారిశుధ్యం పనులను పర్యవేక్షిస్తుండడం గమనార్హం. ఈ సమయంలో ఆయన సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులకు సలహాలు సూచనలు ఇస్తూ పారిశుధ్య మెరుగుకు చర్యలు తీసుకుంటున్నడం విశేషం. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వీధులు జలమయమయ్యాయి. స్థానికులకు అసౌకర్యం కలగకుండా, ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు వీలుగా బురద ఉన్నచోట్ల బ్లీచింగ్ పౌడర్ చల్లడం, నిల్వ ఉన్న నీటిని ట్యాంకర్ల సాయంతో బయటకు తరలిస్తున్నారు. వర్షపు నీరు ప్రవహించేందుకు వీలు లేనిమురుగు కాలువల్లో వ్యర్థాలను తొలగించే పనులు చురుకుగా సాగుతున్నాయి. శేష పని ఆదేశాలతో పారిశుద్ధ్యం మెరుగుకు శానిటేషన్ కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బంది, ఇతర యంత్రాంగం శ్రమిస్తూ ఉండడం విశేషం.

సబ్సిడీ రుణాల కోసం నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయ్యాలి

విశాలాంధ్ర-కడప: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసి, నిరుద్యోగ యువతీ,యువకులకు స్వయం ఉపాధి కల్పించాలి అని కోరుతూ శుక్రవారం నాడు కలెక్టరేట్ కార్యాలయంలోని ఎస్సీ కార్పొరేషన్ ఆఫీసులో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డిటిడబ్ల్యూఓ సరస్వతికి వినతి పత్రం అందజేశారు. పిఆర్‌పిఎస్ వైఎస్ఆర్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ 2025-2026వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సబ్సిడీ రుణాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, ఈ రుణాలకు సంబంధించిన నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, గత 5 సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించిన, సబ్సిడీ రుణాల నోటిఫికేషన్ లేకపోవడం బాధాకరం అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజన, నిరుద్యోగ, యువతీ, యువకులు సబ్సిడీ రుణాల కోసం ఎదురు చూస్తున్నారు, ఒకపక్క డిగ్రీలు, పీజీలు చదువుకొని ఉపాధి లేక ఉన్న ఊరును కుటుంబాలను వదిలేసి, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వలసలు వెళ్తున్న పరిస్థితి, ఈ సబ్సిడీ రుణాల ద్వారా అయినా స్వయం ఉపాధి పొంది తమ కుటుంబాలను పోషించుకోవడానికి అవకాశం ఉంటుందని, అనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు వాపోయారు, ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టో, ఎన్నికల ప్రచారంలో, మా కూటమి అధికారంలోకి వస్తే, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గిరిజన, నిరుద్యోగ,యువతీ, యువకులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధి కల్పిస్తామని, హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఎన్నికల హామీని అమలు చేయకుండా, నోటిఫికేషన్ విడుదల చేయకుండా, చిత్తశుద్ధి లేకుండా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుంది మండిపడ్డారు, కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, సబ్సిడీ రుణాల నోటిఫికేషన్ విడుదల చేసి గిరిజన, నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఓటర్ల జాబితాలో అవకతొకలు నిర్మూలించాలి

విశాలాంధ్ర-బద్వేలు: దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా అవతవకలను నిర్మూలించేందుకు భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ ఉద్యమంలో భాగంగా, ఏఐసిసి పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్‌లోని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో బద్వేల్‌లో ఉన్నటువంటి అన్ని అన్ని మండలాలలో ఈ కార్యక్రమంలో భాగంగా ఒక లక్ష సంతకాలను ఓటర్ వివరాలతో పాటు సేకరించాలని సూచించారు. అంతేకాకుండా బద్వేల్ నియోజకవర్గంలో ప్రతి మనిషికి ఒక ఓటు మాత్రమే ఉండే విధంగా ఎలక్షన్ కమిషన్ నిర్ణయం తీసుకునే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమాన్ని కూడా చేయాలని అక్కడున్న ఓటర్ల వివరాలతో పాటు వాళ్ళ సంతకాలను సేకరించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అచ్యుతరాజు, చిన్న రామిరెడ్డి, పుల్లూరు భాష, నరసింహ, సుధాకర్ రెడ్డి, ఖాజవల్లి, సాంబయ్య, గుర్రప్ప, బాలసుబ్బయ్య, బాబు, శేఖర్ రెడ్డి, అస్లాం, నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

ఇంచార్జి ఎంపిడిఓకు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: విధి నిర్వహణ లో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలతో, ఉన్నతాధికారులతో మంచి సంబంధాలు కలిగి ఉండే అధికారులకు శాఖాపరంగానూ, సమాజపరంగానూ మంచి గుర్తింపు ఉంటుందని తహశీల్దార్ కొనేటి అమర్ నాథ్, ఎంపిడిఓ నాగిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి పేర్కొన్నారు. కోడూరు మండల ఇంచార్జి ఎంపిడిఓ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై పశ్చిమ గోదావరి జిల్లాకు బదిలీపై వెలుతున్న సిహెచ్ నాగార్జునరావుకు శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంపైన సమావేశ హాలులో ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ ఏర్పాటు చేసి శాలువా కప్పి పూలమాలవేసి బహుమతులు ప్రదానం చేశారు. ధ్వజారెడ్డి అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉమ్మడి జిల్లా కో ఆప్షన్ మెంబర్ వైఎస్ అన్వర్ బాష, జెడ్పిటిసి రత్నమ్మ, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

పల్లెలకు నిధులు

- పంచాయతీలకు ఆర్థిక సంఘం సొమ్ము
- ప్రగతికి అడుగులు
- సర్పంచులకు గౌరవ వేతనాలు మంజూరు

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రగతికి కేటాయించిన ఆర్థిక సంఘం నిధులు కూడా వదలలేదు. వేరే అవసరాలకు మళ్లించారు. కనీసం గ్రామాల్లో బ్లీచింగ్ చల్లేందుకు కూడా నిధులు లేని దుస్థితికి తీసుకువచ్చారు. సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. వాలంటీర్లతో అనధికారికంగా సమాంతర వ్యవస్థ నడిపించారు. కూటమి సర్కార్ వచ్చిన పిదప గ్రామాలు అభివృద్ధి బాటపట్టాయి. తాజాగా 2025-026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత 15వ ఆర్థిక సంఘం నిధులు జిల్లాలోని 557 గ్రామ పంచాయతీలకు రూ.25కోట్లు విడుదల అయ్యాయి. ఎర్రగుంట్ల మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా.. చిలమకూరు పంచాయతీకి రూ.17,25,226 చిన్నదండ్లూరు రూ. 5,56,461 చిర్రాజు పల్లె రూ. 6,77,997 హనుమను గుత్తి రూ.6,36,592 ఇల్లూరు రూ.2,58,292 కదిరివారిపల్లె రూ.4,65,638 కలమల్ల రూ.14,92,812 కోడూరు రూ.3,08,645 మాలెపాడు రూ.5,84,911 నిడుజువ్వి రూ.3,63,493 పెద్దన్నపాడు రూ.3,19,835 పొట్ల దుర్తి రూ.11,19,488 పి వెంకటాపురం రూ.97,488 సున్నపురాళ్లపల్లె రూ.2,72,582 తిప్పలూరు రూ.4,93,676 తుమ్మలపల్లె రూ.3,21,645 వలసపల్లె రూ.2,28,884 చొప్పున విడుదల అయింది.. అత్యవసరాలకు వినియోగం.. డిప్యూటీ ఎంపీడీవో రంతులయ్య.. ఈ నిధులతో పంచాయితీల్లో పెండింగ్ పనులు పూర్తి చేయడంతో పాటు వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని డిప్యూటీ ఎంపీడీవో రంతులయ్య స్పష్టం చేశారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం పనులు, తాగునీటి సమస్య పరిష్కారానికి వెచ్చించడం జరుగుతుందన్నారు.. గౌరవ వేతనం మంజూరు.. వైకాపా సర్కార్ హయాంలో సర్పంచుల పాత్ర నామమాత్రం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక స్వాతంత్ర దినోత్సవ నిర్వహణకు సైతం నిధులు కేటాయించింది. తాజాగా సర్పంచుల గౌరవ వేతనాల నిధులను విడుదల చేసింది. దీంతో ఒక్కొక్కరికి రూ.19,903 చొప్పున అందనుంది.

సంక్షిప్త వార్తలు

జండా మహోత్సవానికి ఎంపిపికి ఆహ్వానం

విశాలాంధ్ర-సందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ జెండామాన్ వీధిలో హజరత్ మహబూబ్ సుభాని జండా మహోత్సవ కార్యక్రమం రేపు నెల 9, 10 తారీకులలో ముఖ్యఅతిథిగా హాజరు కావలసినదిగా మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి ని జెండా కమిటీ సభ్యులు శుక్రవారం ఆహ్వానించారు. మండల కోఆప్షన్ సభ్యులు కలీముల్లా ఖాన్, కాంట్రాక్టర్ మోహన్ రెడ్డి, రాజు, ఈడిగ సంఘం నాయకులు తుమ్మల శ్రీధర్ గౌడ్,గోల్డ్ షాప్పుమాల, సమీర్, షఫీ, అన్వర్, అల్తాఫ్, మహమ్మద్, షమీ పాల్గొన్నారు.

నాన్ టీచింగ్ స్టాఫ్ సమస్యలపై..

విశాలాంధ్ర-కడప: తిరుపతి ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నాన్ టీచింగ్ స్టాఫ్ సమస్యలపై కడప జిల్లా అధ్యక్షులు, బి శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి నిత్య పూజయ్యతో కడప ఆర్జెడి సురేష్ బాబు మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో ఎన్జీవో నాయకులు పద్మనాభరావు, సురేష్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: పట్టణం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" వారి ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరం నందు ముఖ్యఅతిథి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ సోదరుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొని రక్తదానం చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు ఖాదర్ బాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యం కోసం చిత్ర ప్రదర్శన

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల్లో ఎయిడ్స్ వ్యాధి, సుఖవ్యాధులు పట్ల చైతన్యం తీసుకురావడానికి ప్రచార రథం ద్వారా చిత్ర ప్రదర్శన చేశారు. రాయచోటి నియోజకవర్గంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ప్రజా చైతన్య సేవా సంఘం రామాపురం, లక్కిరెడ్డి పల్లె, కోసంపేట, రాయచోటి పట్టణంలోని మోసాపేట ప్రాంతాలలో ఎయిడ్స్ నివారణ ప్రచార రథం ద్వారా చిత్ర ప్రదర్శన నిర్వహించారు. చిత్ర ప్రదర్శనలు ద్వారా ఎయిడ్స్ వ్యాధి, సుఖవ్యాధులు ఎలా సంభవిస్తాయి వ్యాధిగ్రస్తులు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి, వ్యాధి సోకిన వారు ఆరోగ్యం ఎలా ఉంటుంది, కండోమ్ యొక్క ఉపయోగాలు ప్రజలకు చిత్ర ప్రదర్శన ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్ట్ డైరెక్టర్ గడికోట చెన్నారెడ్డి, ఐసిటిసిఎల్ టిఎస్ నరసింహ, పిసిఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ టీ.స్వాతి, వారి సిబ్బంది విజయలక్ష్మి, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

హామీలపై అసెంబ్లీలో చర్చించాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-రాయచోటి: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తామని చెప్పిన నారా లోకేష్ అవి అమలుపరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది తప్ప ఏ ఒక విద్యార్థి ఖాతాలో జమ కాలేదని మండిపడ్డారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలపై ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి పరిష్కరించాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చి, ఛలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాయచోటి పట్టణ నాయకులు లోకేష్, సాయి, అరిపుల్ల మహమ్మద్, సురేష్, నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: యువత చెడు మార్గాలలో వెళ్లకుండా మంచి మార్గాలలో నడిచి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఉన్న ఊరికి మంచి పేరు తీసుకురావాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అన్నమయ్య కడప జిల్లా లీగల్ అడ్వైజర్ వంపన వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కడప నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియం నందు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ యువత చెడు మార్గాలలో వెళుతూ డ్రగ్స్ కు బానిసలు కావొద్దు అంటూ పిలుపునిచ్చారు అనంతరం హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా శాలువా సత్కరించి మొమెంటోన్ అందజేశారు.

జేఎన్టీయూలో ఉద్యోగ జాతర

- మంచి ప్రతిభను కనబరిచిన జేఎన్టీయూ విద్యార్థులు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక పులివెం దులలో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీలో నాలుగవ సంవత్స రం చదువుతున్న విద్యార్థులు యుప్పైడర్స్ కంపెనీ వారు నిర్వహించిన ఇంటర్వ్యూలో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య విష్ణువర్ధన్ మాట్లాడుతూ- కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూలో సిఎస్ఇ విభాగం నుండి 21 మంది, ఈసీఈ విభాగం నుండి 12 మంది, సివిల్ విభాగం నుండి 5 మంది, ఈఈఈ విభాగం నుండి 3 మంది, మొత్తంగా 41 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులని ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆచార్య కె. శేష మహేశ్వరమ్మ, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. రాధాకృష్ణ, వివిధ విభాగాల అధిపతులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

పనులన్నీ అసంపూర్తి నిర్మాణాలే..

- ఓటింగ్ శాతం తగ్గడానికి అదే కారణం - వైసిపి అధినేతపై టిడిపి ఫైర్

విశాలాంధ్ర-పులివెందుల: వైసిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులన్నీ అసంపూర్తిగా కనిపిస్తున్నాయని టిడిపి సీనియర్ నేత, పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరు వెంకటరారెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక పగులగొట్టిన బస్టాండులో నిర్మాణదశలో ఉన్న భవన సముదాయాన్ని శుక్రవాయం ఆయన టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో జగన్ హయాంలో చేపట్టిన జగనన్నకాలనీ, కాంప్లెక్సు, డ్రైనేజీ సిస్టమ్ తదితర పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధి అంతా తూతూ మంత్రంగా సాగిందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో పులివెందుల ప్రాంతం అద్భుతంగా ఉందంటూ ముఖ్యమంత్రి నుంచి ఆ పార్టీ నాయకులందరూ అసత్య ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. 2024 ఎన్నికలల్లో జగన్కు ఓటింగ్ శాతం తగ్గడానికి అవే కారణాలన్నారు. లక్ష మెజారిటీతో గెలుస్తామని ధీమాగా ఉన్న జగన్ కేవలం 65వేల ఓట్లు మాత్రమే వచ్చాయన్నారు. ఇది పులివెందులపై వివక్షత కు నిదర్శనమన్నారు. కేవలం వైసిపి కార్యకర్తలు, నాయకుల స్వలాభం కోసమే నిధులను విడుదల చేశారని ఆరోపించారు. ఐదేళ్ల ముఖ్యమంత్రిగా పాలన అందించిన జగన్కు అసెంబ్లీ విలువలు, నిబంధనలు తెలియవా అని ప్రశ్నించారు. పులివెందుల ప్రాంత సమస్యలపై జగన్ అసెంబ్లీకి వెళ్లి ప్రస్తావించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అమర్నాథ్యాదవ్, తూగుట్ల సిద్దారెడ్డి, విశ్వనాథరెడ్డి, బాబాఫకురుద్దీన్, ఉలిమెల్ల బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- తెదేపా రాజంపేట ఇన్చార్జ్ చమర్తి మోహన్ రాజు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలోని తిమ్మసముద్రం పంచాయతీ తిమ్మసముద్రం కస్బాతో పాటు సుండుపల్లె పంచాయతీ పెద్ద బలిజపల్లిలో శుక్రవారం నూతన స్మార్ట్ రేషన్ కార్డులను రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, మండల తాసిల్దార్ మెహబూబ్ చాందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాజంపేట నియోజకవర్గంలో వైసీపీకి చెందిన ఎమ్మెల్యే ఎంపీ పేదవారు గనక వందల ఎకరాలను ప్రభుత్వ భూములు కబ్జా చేశారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని.గుర్తు చేశారు. ఈనేపథ్యంలోనే రేషన్ సరఫరాలో అవినీతి అక్రమాలను నియంత్రించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నాదెండ్ల మనోహర్ పారదర్శకంగా ఉండాలని ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్యూ ఆర్ కోడ్తో కూడిన స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పేదలకు అందాల్సిన రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా పలు చర్యలు తీసుకుంటుందని,చౌక ధరలతో దుకాణాల్లోని సరుకులు తీసుకునే విధానాన్ని తిరిగి ప్రారంభించిందన్నారు. అనంతరం మిని గోకులాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్, మెహబూబ్ చాంద్,ఎంపీడీవో,సుధాకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు, కళ్లే రెడ్డప్ప,బెల్లల రమణ, శివ కుమార్ నాయుడు,జయరాం నాయుడు, కల్పన, జయరాం నాయుడు,మాజీ ఎంపిటిసి మోహన,వెంకటయ్య, రామచంద్రయ్య, రెడ్డి రాణి, రామ శ్రీనివాస్, ఓబులేసు, సురేష్ నాయుడు,శివకుమార్, మస్తాన్, దిలీప్ రాజు, నేతి రమేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలి: డిడిఓ

విశాలాంధ్ర-చెన్నూరు: గ్రామాలలో చెత్తను సేకరించేవారు సక్రమంగా పనులను నిర్వహించాలని, ఎక్కడ చెత్త ఉండకుండా చూడాలని డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ మైథిలి పేర్కొన్నారు. శుక్రవారం రామనపల్లెలో ఆమె పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే అక్కడి ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఆడవారు కూడా ఇళ్లలోని వ్యర్థాలను రోడ్ల పైన వేయకూడదని చెత్త సేకరణ బండ్ల వద్దనే ఇవ్వాలన్నారు. అలాగే ఎస్ డబ్ల్యూ పిసిని పరీశీలించారు. గ్రామాలలోని మహిళలకు తడి పొడి చెత్త పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, పంచాయతీ కార్యదర్శి గురువేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయంలో పరిధిలో ఉన్న శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయంలో వైభవంగా రథోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు. విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు వనభోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులతో పాటు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ, దివంగత మఠాధిపతులు రెండో కుమారుడు, వీరభద్ర స్వాములవారు ప్రత్యేకంగా వారి పూజలు చీర సారెలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బ్రహ్మంగారిమఠం, విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు చెరువు పల్లె ప్రతాప్ చారి కమిటీ సభ్యులు అమ్మవారికి చీర సారే పసుపు కుంకుమ ప్రత్యేక అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ మంజూరు చేయండి సారూ..!

విశాలాంధ్ర-సిద్ధవటం: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ కొరకు ఓ వృద్ధ మహిళ తిరిగిన చోటు లేదంటూ కన్నీటి పర్వతమైంది అన్నమయ్య జిల్లా బాలిరెడ్డి పల్లె గ్రామంలో తన సొంత కుమార్తె వద్ద వృద్ధురాలు అయిన పెసల గంగమ్మ జీవనం సాగిస్తుండగా అనారోగ్యాల కారణాలవల్ల కూతురు మృతి చెందడంతో దిక్కు తోచని స్థితిలో సిద్ధవటం మండలంలోని మాచుపల్లి గ్రామంలో తన బంధువుల వద్ద కాలం గడుపుతున్న వృద్ధురాలికి రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచిన పెన్షన్ మంజూరు కాక ఇబ్బందులకు గురవుతుంది స్థానిక గ్రామ సర్పంచ్ ప్రతినిధి మల్లు విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం మాచుపల్లి గ్రామంలో మాట్లాడుతూ పెసల గంగమ్మ (99) గత వైసిపి ప్రభుత్వం నుండి కూడా పెన్షన్ మంజూరు కాలేదని వయసు భారమై అనారోగ్యాలతో ఇబ్బంది పడుతున్న వృద్ధురాలికి మండల అధికారులు న్యాయం చేయాలని తెలిపారు. ఈ విషయమై ఇంచార్జ్ పంచాయతీ సెక్రెటరీ రియాజ్ వివరణ కోరగా పెసల గంగమ్మ వృద్ధురాలికి పెన్షన్ మంజూరు కొరకై గ్రామస్తులు ఫిర్యాదు చేశారని ఆధార్, రేషన్ కార్డు పరిశీలించి న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి విజయ భాస్కర్ రెడ్డి, మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

కోడిగాండ్లపల్లిలో జిల్లా వైద్యాధికారి పర్యటన

విశాలాంధ్ర-ముద్దనూరు: మండలంలోని కోడిగాండ్లపల్లెలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు పర్యటించారు. గ్రామంలో విష జ్వరాలు వస్తుండడంతో ఆయన 10 వేల గంభూజియా చేప పిల్లలను నీటిలో వదిలారు. ఈ చేపలు దోమల లార్వ తిని దోమలు వృద్ధి చెందవు అన్నారు. ప్రజలు డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం నీటినిలువున్న వాటిని నీరు తీసేసి ఒక గంట అరబెట్టి నీటిని నింపు కోవాలన్నారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి మనోరమ, డాక్టర్ కరిష్మా, డాక్టర్ శ్రీకాంత్ జిల్లా ఏపడామోలజిస్ట్ ఖాజామోద్దీన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో చర్చించాలి

- రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలి
- వైద్య విద్యను ప్రైవేటీకరణ ఆపాలి
- ఖాళీగా ఉన్న 3500కు పైగా ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కోటిరెడ్డి కూడలివద్ద ఆందోళన
- ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా సమితి

విశాలాంధ్ర-కడప రూరల్: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కొరకు ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా కడప కోటి రెడ్డి కూడలి వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ చంద్ర మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తాం విద్యార్థులకు ఏ కష్టాలు కూడా ఉండవు వారికి అండగా నేనుంటానని హామీ ఇచ్చిన నారా లోకేష్ అవి అమలుపరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు. సూపర్ హిట్ సుపరిపాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది తప్ప ఏ ఒక విద్యార్థి ఖాతాలో జమ కాలేదని మండిపడ్డారు. వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పడిందని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందరిని ద్రాక్షలాగా ప్రైవేట్ పరం చేస్తా ఉందని మండిపడ్డారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3500కు పైగా ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి. యువ గళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చి అనంతరం చలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లి ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్, జిల్లా ఉపాధ్యక్షులు లీలా కృష్ణా, ఏఐఎస్ ఎఫ్ నగర కార్యదర్శి తేజ పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ జరిపించండి: సిపిఐ

విశాలాంధ్ర-కడప: జమ్మలమడుగు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో జలజీవన్ మిషన్ కింద కొళాయి కనెక్షన్ల మంజూరు అయ్యాయని వాటిని అమలు చేసే విధానములో పూర్తిస్థాయిలో అవినీతి జరిగిందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాదు. పట్టణ కార్యదర్శి రాంప్రసాద్ లో ఆరోపించారు శుక్రవారం నాడు ఆర్డీవో కార్యాలయ ఏవో అక్బాల్ భాషాకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో జల జీవన మిషన్ కింద చాలా గ్రామాలకు మంచినీటి కొళాయిలు కనెక్షన్ ఏర్పాటు జరిగిందని. అయితే ఎవరి ఇంటి కనెక్షన్ వాళ్లే బిగించుకున్నారు తప్పితే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు బిగించిన పాపాన పోలేదని అయితే ఎన్ని బిగించారని సిపిఐ నాయకత్వం అడగగా అన్ని బిగించాము వాటికి సంబంధించిన బిల్లులు ఉన్నాయి ఎవరికి బిగించామో అన్నది తెలియదని సంబంధిత అధికారి తిరుపతి రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఒక గ్రామ పరిస్థితి ఇలా ఉంటే మిగతా గ్రామాల పరిస్థితి ఏ విధంగా ఉందో ఉన్నత స్థాయి అధికారులు ఆలోచించాలని వారు అన్నారు. వెంటనే గ్రామీణ నీటి సరఫరా కార్యాలయం పై అవినీతి శాఖ అధికారులు సోదాలు నిర్వహించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగేంద్ర సంతోష్ నాగ సురేష్ పండు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో 'ఛలో మెడికల్ కాలేజ్'

విశాలాంధ్ర-చెన్నూరు: ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మరియు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెన్నూరు మండల యువజన విభాగం అధ్యక్షులు నిత్య పూజయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలం నుండి యువజన విభాగం విద్యార్థి విభాగం నుండి అధిక సంఖ్యలో యువకులు విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ విద్య, వైద్య రంగాలను బలహీనపరచి, ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి అప్పగించాలనే కూటమి ప్రభుత్వ కుట్రను అడ్డుకోవడమే ఈ నిరసన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కమిటీ అధ్యక్షులు దేవగుడి భాస్కర్ రెడ్డి, టి ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి, సాయి కుమార్ రెడ్డి, రామకోటి రెడ్డి, కృష్ణ, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతులు ధర్నా

విశాలాంధ్ర-రామసముద్రం: యూరియా కోసం రైతులు ధర్నా చేసిన సంఘటన శుక్రవారం రామసముద్రం మండలంలో చోటు చేసుకుంది మండలంలోని పెద్దకురపల్లి పంచాయతీ తిరుమల రెడ్డిపల్లి గ్రామంలోని సచివాలయం వద్ద రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గడచిన నాలుగు రోజుల నుండి యూరియా అందుబాటులో నిల్వ ఉన్న రోజు ఇస్తామని సచివాలయం వద్దకు రమ్మని చెప్పి తిరిగి వాయిదా వేస్తున్నారని వ్యవసాయ శాఖ సిబ్బందిపై మండిపడ్డారు. నాలుగు రోజుల నుండి ఇదే తంతు జరుగుతోందని తెలిపారు. ఇప్పటికైనా అన్నమయ్య జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

అంగన్వాడీల సమ్మె కాలపు హామీలు అమలు చేయాలి

విశాలాంధ్ర-కడప రూరల్: ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో అంగన్వాడీలకు 42 రోజుల సమ్మె కాలపు హామీలు మినిట్స్ జీవోలు అమలు చేసి కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ జిల్లా సమితి సమావేశం యూనియన్ నాయకురాలు రాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డీ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు చేసిన సుదీర్ఘ పోరాటానికి నేటి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్రెడ్డి తన పాదయాత్ర సందర్భంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి, అమలు చేయకపోవడంతో 42 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా చారిత్రాత్మకమైన పోరాటం చేపట్టారని, సుదీర్ఘ పోరాట సందర్భంలో జులైలో వేతనాలు పెంచుతామని, అలాగే మరో 11 డిమాండ్లను పరిష్కరిస్తామని మినిట్స్ కాపీ ఆధారంగా హామీ ఇచ్చారని తెలిపారు. పెండింగ్లో ఉన్న సెంటర్ బిల్లులు, టిఎ బిల్లులు వెంటనే విడుదల చేయాలని జిల్లాలో హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టి అర్హులైన వారందరికీ ప్రమోషన్లు కల్పించి ఖాళీగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్ పోస్టులు భర్తీ చేయాలని, సంక్షేమ పథకాలు, గ్రాడ్యుయేట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి.బాదుల్లా, అంగన్వాడి యూనియన్ నాయకురాలు సుజాతమ్మ విజయ భవాని శాంతకుమారి ప్రభావతి లక్ష్మీదేవి లలిత తారాదేవి శ్రీదేవి శివకుమారి పార్వతి శశికళ పాల్గొన్నారు.

పశువులకు ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలోని రేకలకుంట గ్రామంలో శుక్రవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖ, ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమములో 41 గేదెలకు చికిత్స చేయడమైనది మరియు 37 దూడలకు ఎలికపాముల మందు తాగించడమైనది. ఈ కార్యక్రమాన్ని పశు వైద్య అధికారులు శ్రీధర్ లింగారెడ్డి ఇంచార్జి ఉప సంచాలకులు కడప డివిజన్ వారు ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులలో ఎదకు రావడానికి, ఎద లక్షణాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పశువుశాఖసహాయ సంచాలకులు అధికారి, వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం వల్ల ఉపయోగాలు వాటిని విరివిగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కడప డియల్ డిఎ, పశు వైద్య అధికారి శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం 1350 రూపాయలు ధర నిర్ణయించి లింగ నిర్దరిత వీర్యం ప్రవేశపెట్టారు. సబ్సిడి రూ.300 రైతు రూ.150 చెలిస్తే లింగ నిర్ధారిత వీర్యం అందిస్తోంది. వైద్య అధికారిమహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ లేగ దూడల సంరక్షణ, దూడల యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. వైద్య అధికారి హేమలత మాట్లాడుతూ పశువులలో వచ్చే గర్భకోశవ్యాదులు, దూడల పెంపకం లింగనిర్ధారణ వీర్యం వల్ల లాభాలను వివరించారు. ఈ కార్యక్రమములో పశుసంవర్ధక శాఖ అధికారులు వారి సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

స్కాట్ విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు

విశాలాంధ్ర-సంబేపల్లె: సంబేపల్లె ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు స్కాట్ మాస్టర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో 6నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న 44 మంది బాలురు, 20 మంది బాలికలు మొత్తం 64 మంది విద్యార్థులకు పాల్గొన్నారు. ఈ పరీక్షలు స్కాట్ మాస్టర్ మురళి నాయక్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఇలాంటి ప్రవేశ పరీక్షల ద్వారా విద్యార్థుల శక్తి సామర్థ్యాలను పరిశీలించవచ్చునని అన్నారు. ఫిజికల్ డైరెక్టర్ షామీర్, గైడ్ కెప్టెన్ శశికళలు సంయుక్తంగా ఈ ప్రవేశ పరీక్షలు దిగ్విజయంగా పూర్తి చేసినట్లు తెలిపారు.

వృద్ధులు సమాజానికి విలువైన వనరులు:డాక్టర్ చంద్రశేఖర్

విశాలాంధ్ర - పీలేరు : వృద్ధులు మనకి మరో బాల్యంగా భావించి వారికి సంపూర్ణ మద్దతు ఇవ్వడం మన విధి అని తలుపుక పి హెచ్ సి వైద్యాధికారి డా: చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం స్వస్త్ నారీ,సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ముదుపుల వేములలో వయో వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వివరిస్తూ వయో వృద్ధులకు ఆరోగ్య ,మానసిక ,శారీరక,సమస్యలతో పాటు మార్పులు సహజమని, అందుకు అనుగుణంగా వీరికి వ్యక్తి, కుటుంబము మరియు సమాజము సంపూర్ణ మద్దతునిచ్చి వారికి ప్రతి అంశంలో అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కొండయ్య, శ్రీనివాసులు, ఏఎన్ఎం .వసుంధర, లక్ష్మి, సి హెచ్ ఓ లు .నాగ ముత్యం. లావణ్య ,ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

భక్త కనకదాస విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

విశాలాంధ్ర మదనపల్లి : అక్టోబర్ 5న తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో నిర్వహిస్తున్న శ్రేష్ఠ భక్త కనకదాస విగ్రహా విష్కరణను ఉమ్మడి చిత్తూరు జిల్లాల కురబసంఘం బాంధవులు జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లి పట్టణంలోని కురుబసంఘం కార్యాలయంలో విగ్రహా ఆవిష్కరణకు సంబంధించిన గోడపత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వల్లిగట్ల వెంకటరమణ, రాచపల్లి రమేష్, బెల్లె రెడ్డెప్రసాద్, కప్పల శ్రీరాములు, వల్లిగట్ల వెంకటరమణ,మేజారి సదాశివ, సీపీఐ శివ కుమార్, మర్రిపాటి రమేష్, బండి రెడ్డెప్ప, కొప్పుల నరసింహులు తదితరులు హాజరయ్యారు. కురబలంతా ఐకమత్యంతో ముందుకు సాగి రాజకీయంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం కురబల సంక్షేమానికి అహర్నిశలు శ్రమించి ఇటీవల గుండెపోటుతో మరణించిన మేస్త్రి చంద్రకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్

విశాలాంధ్ర:కలికిరి:మహిళలు, చిన్న పిల్లలు, ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఆనందంగా, సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వై పవన్ కుమార్ పిలుపునిచ్చారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభమైన ఆరోగ్య శిబిరాలు శుక్ర వారం కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రం లో ఆయన స్వస్థ నారి సశక్త్ పరివారం అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వై .పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు,స్టాఫ్ నర్సులు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.రేపు వాయల్పాడులో ఇదే తరహాలో వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు.

చెత్త రహిత గ్రామాల సాధనే లక్ష్యం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: : చెత్త రహిత గ్రామాల సాధనే లక్ష్యమని పంచాయతీ ఈవో రవీంద్రనాథ్ అన్నారు. వాల్మీకిపురంలోని పంచాయతీ సంపద కేంద్రంలోరామసముద్రం, పెద్దమండ్యం, వాల్మీకిపురం, నిమ్మనపల్లె కలికిరి మేజర్ పంచాయతీల నుంచి ప్రత్యేకంగా ఎంపిక చేసిన 58 మంది కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్కు వ్యర్థాల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి రవీంద్రనాథ్ మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గృహస్థాయిలోనే తడిచెత పొడిచెత్త వేరుచేయడంపై ప్రజలకు మరింత అవగాహన రల్పించాలన్నారు. ప్రతి సీఆర్పీ వారికి కేటాయించిన 1000 కుటుంబాలకు వందశాతం తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా చెత్త రహిత గ్రామాల సాధన లక్ష్యాన్ని మనం చేరుకోవచ్చునన్నారు. అనంతరం డీపీఆంసీ సభ్యులు రాజు, మణి తదితరులు సీఆర్పీలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఐదు గ్రామాల మేజర్ పంచాయతీలకు సంబంధించిన 53 మంది సీ?ర్పీలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ మెడి 'కిల్'పై వైకాపా ఉక్కు పిడికిలి

విశాలాంధ్ర -మదనపల్లి : పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణానికి వ్యతిరేకంగా వైసీపీ శ్రేణులు చేపట్టిన ఛలో మదనపల్లి మెడికల్ కాలేజ్ ఉద్యమం హోరెత్తింది. శుక్రవారం వైఎస్సార్ సీపీ అధిష్టానం పిలుపు మేరకు పెద్దఎత్తున హాజరైన ఆ పార్టీ శ్రేణులు ఛలో మెడికల్ కళాశాల కార్యక్రమానికి హాజరై కూటమి నిర్మాణదశలో ఉన్న ప్రధాన భవనం వద్ద విద్యార్థులు, యువకులతో కలసి వైఎస్ఆర్ సీపీ నేతలు బైఠాయించి, ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాల హోరెత్తింది. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను వెంటనే రద్దుచేయాలి, పేదల కలలు ప్రభుత్వ కళాశాలలు, పేదలకు దూరంగా వైద్యం, బాబు బినామీలకు నైవేద్యం, అన్నీ ప్రయివేటీకరణ చేస్తే ప్రభుత్వమెందుకు, అందరికీ వైద్య విద్య అందరికీ వైద్యం, జగనన్న ఇచ్చిన17 మెడికల్ కళాశాలల వరాన్ని కూటమి ప్రభుత్వం కార్పొరేట్ కు తాకట్టుపెడుతోందంటూ పెద్దఎత్తున నినదించారు. ఈ నిరసన కార్యక్రమానికి ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. ఛలో మెడికల్ కళాశాల నిరసన కార్యక్రమానికి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దేశాయి తిప్పారెడ్డి, పుంగనూరు నియోజకవర్గ నేతలు శ్రీనాథ్ రెడ్డి, అనూషరెడ్డి, మాజీ ఎంఎల్ సి నరేష్ కుమార్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు భూమన అభినయ్ రెడ్డి, రాష్ట్ర ప్రచార అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు షమీమ్ అస్లాం, మునిసిపల్ ఛైర్పర్సన్ మనుజా రెడ్డి, వైస్ చైర్మన్ నూర్ అజాం, వైసిపి యువనేత హర్షవర్ధన్ రెడ్డి లతో పాటు నేతలు 17 నియోజక వర్గాల నుండి నేతలు హాజరు అయ్యారు.

ఎమ్మెల్యే వరదకు, కొండారెడ్డికి

కృతజ్ఞతలు తెలిపిన చల్లా రాజగోపాల్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డిలకు ప్రొద్దుటూరు టీడీపీ పట్టణ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన చల్లా రాజగోపాల్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శు క్రవారం టిడిపి కార్యాలయం నందు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-మదనపల్లి: ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా తనయుడు, యువనేత జునైద్ అక్బరీ పిలుపునిచ్చారు. శుక్రవారం టిడిపి నేత జెసిబి వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్వాస్థ ఆసుపత్రి సహకారంతో పొన్నిటిపాళ్యం ప్రాథమిక పాఠశాల నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జునైద్ అక్బరీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. కావున ప్రజలు తగు జాగ్రత్తలతో పాటు, వైద్యుల సూచనలు పాటించాలనలన్నారు. ఈ కార్యక్రమంలో సద్దల చెంద్రాయుడు, పోలిశెట్టి వెంకటరమణ, సిద్దప్ప, విష్ణువర్ధన్ రెడ్డి, బీదం గురునాథ్ యాదవ్, బెల్లం కిట్టన్న, పసుపులేటి వినోద్ కుమార్, జెస తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారైటీ విద్యార్థులకు ఉద్యోగాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో చెన్నైకి చెందిన ప్రముఖ కంపెనీ టీవీఎస్ బ్రేక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు గ్రాడ్యుయేట్ ట్రైన్ ఇంజనీర్ ఉద్యోగాలకు ఫైనల్ ఇయర్ ఈసీఈ అండ్ ఈఈఈ వారికి నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఈఈఈ నందు 15, ఈసిఈ నందు 13 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి ఏడాదికి మూడు లక్షల వేతనం ఇవ్వబడుతుందన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఏ.వెంకటేశ్వర రెడ్డి మరియు హెచ్ ఓడిలు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

తేదేపాతో అంటకాగిన అధికారులను గుర్తించుకుంటాం

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీతో అంటకాగిన అధికారులను బ్యాడ్ మెమోరిస్ గా గుర్తించి వారి వివరాలను పొందు పరుస్తున్నామని వైఎస్సార్ సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైసిపీ నాయకులు, కార్యకర్తలను వేధింపులకు గురి చేసి అక్రమ కేసులు బణాయించడం ఎంత వరకు సమంజసం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్త్ నారీ స్వస్తిక్ పరివార్ అభయాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనకుండా వారి తనయుడు కొండారెడ్డి పాల్గొంటే అధికారులు అతి ఉత్సాహంతో ఆయనకు స్వాగతం పలికారన్నారు. వరద కుమారుడు ఏ హోదాలో ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొంటున్నారని ప్రశ్నించారు. తేదేపాతో అంటకాగిన అధికారుల వివరాలు బ్యాడ్ మెమోరిస్ గా పొందుపరుస్తున్నాని, తాము అధికారంలోకి వస్తే ఆయా అధికారుల పరిస్థితి అధోగతి పాలు అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, మున్సిపల్ ఛైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

దసరా సెలవుల షెడ్యూల్‌ను మార్చండి

రాష్ట్ర జూనియర్ లెక్చరర్స్ సంఘ అధ్యక్షులు రవి

విశాలాంధ్ర- పీలేరు: పాఠశాల విద్యతో సమానంగా దసరా సెలవుల షెడ్యూల్‌ను మార్చాలనిరాష్ట్ర జూనియర్ లెక్చరర్స్ సంఘ అధ్యక్షులు రవి, సంఘ నాయకులు రాష్ట్ర విద్యా శాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి, మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు దసరా సెలవులును ఇంటర్మీడియట్ విద్యలో 22 నుండి రేపు నెల 2 వరకు పాఠశాల విద్యతో సమానంగా దసరా సెలవుల షెడ్యూల్‌ను మార్చాలని కోరామని తెలిపారు. మధ్యాహ్న భోజనం విషయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మరియు ఉన్నత పాఠశాలల మధ్య పరస్పర ఆధారపడటం ఉంది కాబట్టి మధ్యాహ్న భోజనం కోసం ఆహారాన్ని ఉన్నత పాఠశాలల్లో తయారు చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు రవాణా చేస్తారని తద్వారా విద్యార్థులకు ఇబ్బందుల్లో పడతారని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యలో త్రైమాసిక పరీక్షలు కూడా ముగిసిందని తెలిపారు.. జూనియర్ కళాశాలల్లోని విద్యార్థుల తోబుట్టువులలో ఎక్కువ మంది పాఠశాలల్లో చదువుతున్నారు. దసరా సెలవుల షెడ్యూల్ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల్లో తమ పిల్లలు చదువుతున్న చోట సాధారణంగా ఉంటే తల్లిదండ్రులు తమ సెలవులను ప్లాన్ చేసుకోవడం సాధారణమని తెలిపారు. పాఠశాలలు జూనియర్ కళాశాలలకు సాధారణ సెలవులు ఉంటే ప్రయాణ ప్రణాళికకు ఇది సౌకర్యంగా ఉంటుంది. తల్లిదండ్రులు పిల్లల పాఠశాలకు హాజరు కావడానికి పని నుండి అదనపు సెలవు తీసుకోవలసిన అవసరం లేదన్నారు.మంత్రి స్పందించాల్సింది ఉందని తెలిపారు.

స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక టీబీ రోడ్డులోని పట్టణ ఆరోగ్య కేంద్రం నందు "స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ రవి చంద్రారెడ్డి, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత, డా.వరుణ్ కుమార్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్స్, వైద్యధికారి

డా.హిమబిందు, బిజెపి పట్టణ అధ్యక్షులు నరేంద్ర, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, డిపియంఓ శంకరయ్య, సిఓ సుబ్బారెడ్డి, సూపర్ వైజర్ రాజారత్నం, అంగన్వాడీ సూపర్ వైజర్ శాంతకుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

లింగ వివక్షతపై సమావేశం

విశాలాంధ్ర-కడప: కడప రెవిన్యూ డివిజన్ పరిధిలో కడప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయము నందు కడప రెవిన్యూ డివిజన్ సబ్ డిస్టిక్ లెవెల్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ మరియు అడ్వైజరీ కమిటీ మీటింగు కడప రెవిన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్ అధ్యక్షతన, జిల్లా ఇమునైజేషన్ అధికారి, పి.సి. పిఎన్‌డిటి జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ ఆధ్వర్యంలో సమావేశము నిర్వహించారు. డాక్టర్ డేవిడ్ చక్రవర్తి రేడియోలజిస్ట్, డాక్టర్ బాలకృష్ణ చిన్నిపిల్లల నిపుణులు, తాలూకా సీఐ రెడ్డప్ప, అడ్వకేట్ శ్రీకాంత్ ఏ.పి.పి, ఆర్తి హోమ్ స్వచ్ఛంధ సంస్థ నుండి రాఘవేంద్ర, భారత రత్న మహిళా మండలి నుండి శ్రీపతి, అడ్వకేట్ కిషోర్, డెమో భారతి, డీప్యూటీ డెమో రమణమ్మ, డీప్యూటీ హెల్త్ ఆఫీసర్ కుమారి, మానిటరింగ్ కన్సల్టెంట్ పాలేశ్వర రావు పాల్గొన్నారు.

లయోలా కళాశాల విద్యార్థుల శ్రమదానం

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక లయోలా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం విద్యార్థులు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా కళాశాలలో పరిసర ప్రాంతాలనను పరిశుభ్రపరచారు. ప్రకృతి వనరుల సద్వినియోగం, పరిసరాల పరిశుభ్రత, నిషేదిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన కల్పించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. తర్వాత కళాశాల ప్రాంగణంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రాముడు, లయోల కళాశాల ప్రిన్సిపల్ .జోజి రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ వన, కోఆర్డినేటర్ కల్యాణి, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెత్త సేకరించే వాహనాలు ప్రతి ఇంటి వద్దకు వెళ్లాలి

(కేడీపీ పోటో 22)

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ప్రతిరోజు చెత్త సేకరణ చేసే వాహనాలు వారి పరిధిలోని ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేయాలని నగరపాలక సంస్థ ప్రజా వైద్యాధికారి డాక్టర్ సౌదాగిరి రమేష్ శానిటరీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం నగర పరిశీలనలో భాగంగా 9, 10 డివిజన్‌ను పరిశీలించారు. ఆ ప్రాంతంలో కాలువలు ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని సంబంధిత శానిటరీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ నాయినవారిపల్లె నుండి శానిటేషన్ పై ఫిర్యాదు అందిందని ఆ పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్ త కలిసి వచ్చిన ఫిర్యాదు పై శానిటేషన్ మెరుగుపడే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. గౌస్ నగర్‌లో ఉన్న స్మశాన వాటికలో కంపచెట్లు ఏపుగా పెరగడంతో ఫిర్యాదు అందిందని శానిటేషన్ మరి కొంతమంది వర్కర్లను ఏర్పాటు చేసి అక్కడున్న చెట్లను తొలగించడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని గోశాలను పరిశీలించి అక్కడున్న డాక్టర్లతో మాట్లాడి తగు సూచనలు అందించాలని తెలిపారు. ఈ

‘తల తిరుగుడు’కు అత్యాధునిక వైద్య చికిత్సలు

- జయాదిత్య న్యూరోకేర్‌లో అందుబాటులో వెర్టిగో ప్రొఫైల్
- మెట్రో నగరాలకే పరిమితమైన చికిత్స కడపలో అందిస్తున్నాం
- ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డా.గణేష్ వల్లంపల్లి

విశాలాంధ్ర-కడప: కళ్ళు,తల తిరుగుడు ఆరోగ్య సమస్యకు అత్యాధునిక వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు జయాదిత్య న్యూరో కేర్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ వల్లంపల్లి గణేష్ తెలిపారు. శుక్రవారం జయాదిత్య న్యూరో కేర్ లో తల తిరుగుడు కారణాలు,లక్షణాలు, చికిత్స గురించి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత రోజుల్లో చాలా మందిని పట్టి పీడిస్తున్న సమస్య తల తిరుగడం అన్నారు. సహజంగా కొందరికి తల తిరిగి, వాంతి వచ్చినట్లుగా ఉందని అంటుంటారు. దీన్నే వైద్య పరిభాషలో వెర్టిగో అంటారు. వెర్టిగో అనేది తప్పుడు చలన భావన, తల తిరుగుతున్న భావన లేదా అసమతుల్యత భావన. బాధితులు దీనిని తరచుగా మైకం కమ్మడం, అసమతుల్యత, తలతిరగడం లేదా హిందీలో ‘చక్కర్ ఆనా’ అంటారు. ఇలాంటి వారు తమ తలను కదిలించినప్పుడు ఇది మరింత తీవ్రమవుతుంది. వెర్టిగో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. ఈ సమస్యతో బాధపడే వారు ఒంటరిగా ఎక్కడికి వెళ్లలేక భయపడుతుంటారు. చూడటానికి ఇది చిన్న సమస్యగా అనిపిస్తుంది. కాని అనుభవించే వారి బాధ అంతా ఇంతా కాదు. వెర్టిగో కు గల కారణాలు తెలుసుకుంటే చికిత్స చాలా సులువు అవుతుంది.

వెర్టిగో కారణాలు - లక్షణాలు

తల తిరుగుడుకు అనేక కారణాలు ఉన్నాయి. అందులో మానసిక ఒత్తిడి, తలకు గాయం, రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడం, పోషకాహార లోపం ఉన్నాయి. ఇవే కాకుండా చెవి లోపల ఇన్ఫెక్షన్, ఎక్కువ సేపు ఎండలో ఉండటం, పార్శ్వపు నొప్పి, రక్త ప్రసరణలో మార్పులు కారణం కావచ్చు. వెర్టిగో లో నిరపాయకరమైన పరోక్సిస్మల్ పొజిషనల్ వెర్టిగో (బిపిపివి), వెస్టిబ్యులర్ న్యూరిటిస్ లేదా లాబ్రింథైటిస్, మెనియర్స్ వ్యాధి, మైగ్రేన్-సంబంధిత వెర్టిగోలు ఉన్నాయి. లక్షణాలను పరిశీలిస్తే స్పిన్నింగ్ సెన్సేషన్, వికారం లేదా వాంతులు, సమతుల్యత సమస్యలు, చెమటలు పట్టడం, సాధారణ కంటి కదలికలు (నిస్టాగ్మస్) లాంటివి గమనించవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా 5 శాతం మంది తల తిరుగుడు తో అవస్థలు పడుతున్నారు. మన దేశంలో 6కోట్ల మంది క్రానిక్ వెర్టిగోతో సతమతమవుతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. “జయాదిత్య న్యూరోకేర్”లో తమ మార్గదర్శకత్వంలో భారతదేశపు అతిపెద్ద వెర్టిగో, డిజ్జినెస్ క్లినిక్ నెట్‌వర్క్ అయిన ‘న్యూరో ఈక్విలిబ్రియం’తో కలిసి పనిచేస్తున్నాం. తద్వారా రోగులకు మా కొత్త సేవ ‘వెర్టిగో ప్రొఫైల్’ను అందిస్తున్నాం. కేవలం మెట్రో నగరాలకే పరితమైన చికిత్సలు కడపలో అందుబాటులో ఉన్నాయి.

‘న్యూరో ఈక్విలిబ్రియం’

భారతదేశంలో 250కి పైగా ‘ప్రదేశాలలో వ్యాపించింది. దీని ద్వారా 1లక్ష మంది చికిత్స పొందిన రోగులు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా 5శాతం మంది దీర్ఘకాలిక వెర్టిగోతో బాధపడుతున్నారు. ఈ సమస్యతో బాధపడుతున్న వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు డాక్టర్ వల్లంపల్లి గణేష్ వివరించారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

- జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్

విశాలాంధ్ర-తొండూరు: యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్ హెచ్చరించారు. తొండూరులోని మనగ్రోమోర్ సెంటరును శుక్రవవారం తనిఖీ చేశారు. యూరియా, ఇతర ఎరువులను ఫిజికల్ బ్యాలెన్స్ గ్రౌండ్ బ్యాలెన్స్ అన్ని సరిగా ఉన్నాయా లేదా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ యూరియాను ఎక్కువ ధరలకు విక్రయించకూడదని విక్రయించినట్టు తమకు సమాచారం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రైతులతో మన గ్రోమోర్ సెంటర్ నందు ఒక సమావేశం నిర్వహించి యూరియా ఎక్కువ వినియోగం చేయకూడదని అవసరమైనంతవరకే వినియోగించుకుంటే అటు పంటకు ఇటు జనాల ఆరోగ్యాలకు మంచిగా ఉంటుందని రైతులకు తెలియజేశారు. ఖరీఫ్ 2025 సంవత్సరముకు ప్రతి ఒక్క రైతు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని సకాలంలో ఈ పంట నమోదు పూర్తి చేయాలని గ్రామస్థాయి సిబ్బందికి తెలియజేశారు .సమావేశంలో ఏవో రాజు, వ్యవసాయ సహాయకులు సతీష్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసన

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ప్రభుత్వం మెడికల్ కాలేజీలను కూటమి సర్కార్ ప్రైవేటీకరణ చేస్తామని ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ విద్యార్థి, యువజన విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం జరిగింది. వైసిపి హయాంలో పులివెందులలోనిర్మించిన మెడికల్ కాలేజీ వద్ద ఆ పార్టీ యువజన విభాగం జమ్మలమడుగు నియోజకవర్గ అధ్యక్షులు మల్లు వెంకట హరీష్ కుమార్ రెడ్డి, ఎర్రగుంట్ల మండల శాఖ అధ్యక్షులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రభుత్వం భారీగా ఖర్చు చేసి నిర్మించిన వైద్య కళాశాలలు, బోధనాస్పత్రులను 60ఏళ్లకు పైగా లీజుకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఎకరానికి కేవలం రూ.100 కె భూములు ప్రైవేటు యాజమాన్యానికి అప్పగించడం ద్వారా వందల కోట్ల రూపాయల ప్రజా సంపదను తక్కువ ధరకే హస్తాంతరం చేస్తున్నారని వారు మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకోవాలని సూచించారు.

జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్ షాప్

విశాలాంధ్ర-మదనపల్లి: స్థానిక వెలుగు కార్యాలయం స్త్రీ శక్తి భవన్ ఏ. పి.ఎమ్. ఎస్ఎమ్ఇ, అన్నమయ్య జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో మదనపల్లి వెలుగు కార్యాలయంలో శనివారం ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్ షాప్ నిర్వహిస్తారు. ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ డి.శంకరప్ప మాట్లాడుతూ వ్యాపార, సేవా ,పరిశ్రమల రంగాలలో నిర్వహించేవారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ను ఆన్లైన్ చేస్తున్నామన్నారు. మంచి వ్యాపార ప్రణాళికలతో అవగాహనతో ముద్ర, పి.ఎమ్. ఇ జి.పి.వంటి ప్రభుత్వ పథకాల ద్వారా బ్యాంకు రుణాలు పొంది వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి ప్రతి మహిళ ప్రయత్నించాలన్నారు. ఎంచుకున్న రంగంలో అవగాహన, అనుభవం, ఆసక్తి తో ప్రయత్నించి అవకాశాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న బెస్త కాలనీ

- మా గోడు ఎవరికి పట్టదా - కాలనీవాసులు

విశాలాంధ్ర-చెన్నూరు: ఇది చెరువు అనుకుంటే పొరపాటే, మత్స్యకారులు ఉండే బెస్త కాలనీ. వర్షపు నీరు పోయేదానికి వీలు లేక, పై భాగం నుండి వచ్చే నీళ్లు కాలనీలోకి రావడంతో కాలనీలో సగభాగం పైనే నీట మునిగింది. మాగోడు పట్టించుకోండి అని అధికారులను ప్రజా ప్రతినిధులను వేడుకుంటున్నామని మల్లె సుబ్బయ్య, శివశంకర్లు తెలిపారు. వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ జెసిబి తో తాత్కాలిక పనులు చేసినప్పటికీ కాలనీలో ఉండే నీరు పూర్తిగా పోవని, పూర్తిగా నీరు పోతేనే కాలనీవాసులు ఆరోగ్యంగా ఉంటాం న్నారు. నీళ్లు ఉంటే దోమలచేరి పిల్లలకు ఆడవాళ్లకు వ్యాధులు ప్రబులుతాయని వారు పేర్కొన్నారు. ఇంట్లో నుండి బయటికి రావాలంటే నీళ్లలోనే అడుగు పెట్టాలని, మా పరిస్థితి ఎలా ఉందో ఒకసారి అధికారులు చూడాలని వారు వేడుకుంటున్నారు. ఏది ఏమైనా తాత్కాలిక పనులు చేపట్టిన శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసుల గోడు పట్టించుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

రూ.450 కోట్లతో హంద్రీనీవా మెయిన్ కెనాల్

- మంత్రి మండిపల్లెకు ముఖ్యమంత్రి హామీ
- పునులు పూర్తయితే 25వేల ఎకరాలకు సాగు నీటి సౌకర్యం



విశాలాంధ్ర-రాయచోటి రూరల్: నియోజకవర్గంలోని రాయచోటి, చిన్నమండెం, సంబేపల్లి మండలాల్లో 25వేల ఎకరాలకు సాగునీరు అందించే గాలేరు -నగరి మెయిన్ కెనాల్ ఫేజ్ -1 పనులు రూ,450 కోట్లతో చేపట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి హామీ ఇచ్చారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం అసెంబ్లీ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసపురం మండిపల్లి నాగిరెడ్డి హంద్రీ-నీవా మెయిన్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రికి మంత్రి వినతి పత్రం అందజేశారు. ఈ కాలువ నిర్మాణం ద్వారా 25 వేల ఎకరాల ఆయకట్టుకు రాయచోటి, చిన్నమండెం, సంబేపల్లి మండలాల్లోని సాగునీరు అందుతుందని ముఖ్యమంత్రి కి వివరించారు. అంతే కాకుండా భూగర్భ జలాల నిల్వలు పెరుగుతాయని చెప్పారు. ఇంతటి ప్రాధాన్యమున్న ఈ పనులు త్వరలో ప్రారంభం అయ్యే విధంగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీ-నీవా మెయిన్ కెనాల్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రికి హామీ ఇచ్చారు.